**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22-10-2018.**

**<u>నగరంలో మహిళల భద్రతకు శక్తి టీమ్ ఆర్వర్యంలో విద్యార్థులకు అవగాహనా</u>**

విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మహిళా సమస్యల పరిష్కారం, చట్టాల అమలు మరియు రక్షణా భద్రత కల్పించేందుకు ప్రాధాన్యత ఇచ్చి నగర పోలీస్ కమీషనర్ గారు శాఖపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు సామాజత చైతన్య కార్యక్రమాల ద్వారా ముందుకు వెళ్ళడం జరుతుంది. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వ సహకారం మరియు ఏపి డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ గారి చొరవతో త్వరలో విజయవాడ నగరంలో నూతనంగా మహిళా శక్తి టీమ్‌లు ఏర్పాటు చేయడానికి పోలీస్ కమీషనర్ గారు చర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో మహిళా శక్తి టీమ్ ఆద్వర్యంలో మహిళలకు సంపూర్ణ సహయ సహకారాలు అందించేందుకు వివిధ సామాజిక ఛైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల్లో ఛైతన్య స్ఫూర్తిని నింపి, స్నేహపూర్వకమైన వాతావరణం కల్పిస్తూ విజయవాడ నగర పోలీస్ శాఖ కృషి చేస్తూ ముందుకు వెళ్ళడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.22.10.2018న బిషప్ అజరయ్యా బాలికోన్నత పాఠశాల, మాంటిస్సోరి బాలికల పాఠశాల మరియు కళాశాల విధ్యార్థులకు మహిళల భద్రత, మహిళా చట్టాల గురించి మరియు రక్షణా భద్రత చర్యలు గురించి విద్యార్థులకు మహిళ్ళా శక్తీ టీమ్ సిబ్బందితో అవగాహన కల్పించడం జరిగింది.

-- xx --